12

# 1, 2 దినవృత్తాంతములు: చెరనుండి తిరిగి రాక కొరకైన సిద్ధపాటు

**చదువవలసిన అధ్యాయాలు:** 1 దినవృత్తాంతములు 13, 15, 17, 21–24, 28, 29; 2 దినవృత్తాంతములు 3, 6, 9, 11, 23, 24, 29, 32, 35, 36.

**శీర్షిక**

అసలు 1, 2 దినవృత్తాంతములు ఒక గ్రంథమే. దీనికి హెబ్రీ పేరు "diaries, journals, or annals." సెప్టూజెంట్ గ్రీకులో దీని పేరుకు "అందించబడిన సంగతులు" అని అర్థం. పుస్తకాల్లోని అనుబంధ సమాచారం. "Chronicles" అనే ఆంగ్ల పదం Jeromeకు ఆరోపింపబడింది.

**పూర్వ చరిత్ర**

1, 2 దినవృత్తాంతములు మందకొడిగా నడిచే వంశావళులు, మొదటిసారిగా చూస్తే మరల మరల చెప్పడంగా కన్పిస్తాయి. కొంత రిపిటిషన్ ఉన్నది, కాని అది కేవలం మళ్లీ మళ్లీ చెప్పడం కాదు. అది వెవ్వేరు ఉద్దేశాలకొరకు వ్రాయబడిన వెవ్వేరు సమాచారమైయుంది.

2 రాజుల చివరి సంఘటనలు జరిగి రమారమి 70 సంవత్సరాలు గడిచాయి. (ఈ డెబ్భై సంవత్సరాల కాలంలో చరిత్ర రచనలు ఏవీ లేవు; ఈ చెర కాలంలోని సమాచారం కొరకు యెహెజ్కేలు దానియేలులను చూడు.) ఇశ్రాయేలీయులు బబులోను చెరనుండి తిరిగి వచ్చేదానికి సిద్ధంగా ఉన్నారు (2 దినవృత్తాంతములు 35:25; 36:23 గమనించు). 1, 2 దినవృత్తాంతములు దేశంలో తిరిగి స్థావరాలు ఏర్పరచుకొనడానికిని, దేవాలయపు ఆరాధన తిరిగి స్థాపించడానికిని వ్రాయబడ్డాయి. జనులు దీవించబడాలంటే గత విపత్తు తిరిగి సంభవింపకుండా ఉండాలంటే దేవునికి లోబడాలనే విషయం నొక్కి చెప్పబడింది.

1, 2 సమూయేలులు, 1, 2 రాజులును 1; 2 దినవృత్తాంతాలతో పోల్చడంలో, రెండు ముఖ్యమైన వ్యత్యాసాలను గమనింపవచ్చు: (1) 1, 2 దినవృత్తాంతాలలో కేవలం దక్షిణపు యూదా మాత్రమే నొక్కి చెప్పబడింది, మరియు (2) ఈ పుస్తకముల చరిత్ర

యాజకుల దృష్టిలో అధికంగా వ్రాయబడిందేగాని ప్రవక్తల దృష్టిలో కాదు.

1, 2 దినవృత్తాంతాలను చదవడంలోని శ్రేష్ఠమైన మార్గమేమంటే, 1, 2 సమూయేలులు 1, 2 రాజుల ప్రక్కన పెట్టుకొని, ప్రత్యేకించి 1, 2 దినవృత్తాంతములలోని అనుబంధపు సమాచారాన్ని గుర్తించుతూ చదవాలి. ఈ సమాచారంలో కొంత ఈ క్రింది అవుట్‌లైన్ గమనిస్తుంది.

1, 2 దినవృత్తాంతముల రచనను ఎజ్రా అనే యాజకునికి యూదుల పారంపర్యం ఆరోపిస్తుంది (ఎజ్రా యొక్క పూర్వ చరిత్ర నోట్సును చూడు). ఇతడే వాటి లేఖకుడై ఉండవచ్చు, ఎందుకంటె, 2వ దినవృత్తాంతాలు ఎక్కడ ఆగుతాయో, అక్కడనుండి అదే శైలిలో ఎజ్రా రచన ఆరంభమౌతుంది.

**అవుట్‌లైన్స్**

**1 దినవృత్తాంతములు**

I. వంశావళులు (1–9).

II. దావీదు ఏలుబడి (10–29).
  A. ఉజ్జా పాపముపై యింకా నోట్సు (15:2, 13, 15). సరియైనదానిని తప్పుగా చేయడానికి యిది ముఖ్యమైన ఉదాహరణ.
  B. దావీదు జనాభా లెక్కలను అపవాది ప్రేరేపించాడు (21:1).
  C. దేవాలయపు నమూనా దేవునిచే యివ్వబడింది – గుడారము యొక్క నమూనా యివ్వబడినట్టే (28:11, 12, 19). “మారుతున్న కాలాలకు” నవీనం చేసే హక్కును దేవుడు దావీదుకు యివ్వలేదు.

**2 దినవృత్తాంతములు**

I. సొలొమోను ఏలుబడి (1–9).
  A. సొలొమోను సామ్రాజ్య విస్తరణ (9:26).
  B. యూదులకు చేయబడిన భూ వాగ్దానము నెరవేర్చబడింది.

II. యూదా రాజులు (10:1–36:13).
  A. దేవుడు కోరినట్టు ఆరాధించగోరిన ఉత్తరాది గోత్రాలు రెహబాముతో చేరిపోయారు (11:16, 17). దేవుని సంకల్పము ఆయన ఉద్దేశాలతో భాగమైయున్న “పది గోత్రాలవారిని గూర్చి” బైబిలు మాట్లాడలేదు.
  B. యెషయా (26:22; 32:20, 32) మరియు యిర్మీయా పని (35:25; 36:12, 21, 22లను కూడ చూడు).

III. చెర (36:14–23).

A. దేవుని వర్తమానికులు అలక్ష్యం చేయబడ్డారు (36:15, 16).
B. 70 సంవత్సరాల కాలం ఒక్క వచనంలోనే కవర్ చేయబడింది (36:20).
C. వారు 70 సంవత్సరాలు చెరలో ఉంటారనే యిర్మీయా ప్రవచనము – దాని నెరవేర్పు (36:21–23).

**1, 2 దినవృత్తాంతములలోనుండి పాఠాలు**

మరల చెప్పడం చెడు ఏమీ కాదు. మరల చెప్పడంవలన మనం నేర్చుకుంటాం; అది నొక్కి చెప్పే వీలు కలిగిస్తుంది. కొంత సమాచారం మరల చెప్పడంవలన ప్రయోజనమున్నట్టు దేవుడే చూస్తే, అది దాని ప్రాముఖ్యతను కనుపరచుతుంది గనుక మనం దాన్ని శ్రద్ధగా చదవాలి. నేటి ప్రజలు "ఏదో యొక క్రొత్త సంగతి" కొరకు చూస్తారు (అపొస్తలుల కార్యములు 17:21); దానికి బదులు మనకు కావలసినవి – దేవుని శాశ్వత సత్యాలు. "కాబట్టి మీరు ఈ సంగతులను తెలిసికొని మీరంగీకరించిన సత్యమందు స్థిరపరచబడియున్నను, వీటినిగూర్చి ఎల్లప్పుడును మీకు జ్ఞాపకము చేయుటకు సిద్ధముగా ఉన్నాను. మరియు ... నేను ఈ గుడారములో ఉన్నంతకాలము ఈ సంగతులను జ్ఞాపకముచేసి మిమ్మును రేపుట న్యాయమని యెంచుకొనుచున్నాను" (2 పేతురు 1:12, 14).

1, 2 దినవృత్తాంతాలలో నీరస జాబితాలు వాస్తవాలు మాత్రమే కనిపించవు. లోతైన మెస్సీయాను గూర్చిన సందేశం వాటిలో ఉంది. దేవుని ఉద్దేశాలు తెరచుకున్న గొప్ప కాలాలకు ఆ పేర్ల జాబితా నిలుస్తుంది. గతంలో జనులను ఎలా కాపాడానో, ఆలాగే కొనసాగించుచున్నానని దేవుడు యూదులకు తెలుపుతున్నాడు. తగిన కాలంలో మెస్సీయాకు సంబంధించిన నిరీక్షణను ఆయన నెరవేర్చనున్నాడు.

తనవారిని దేవుడు కాపాడుట కొనసాగిస్తున్నాడు!

## ఉజ్జీవము కొరకైన దేవుని సంకల్పం
## (2 దినవృత్తాంతములు 7:14)

మన దినాల్లో కావలసిన మహా గొప్ప అవసరత ఉజ్జీవం. సరిగా తెలియబడని లేఖన భాగంనుండి ఉజ్జీవింపజేయు సంకల్పం పాత నిబంధన కలిగిస్తుంది: "వాన కురియకుండ నేను ఆకాశమును మూసివేసినప్పుడే గాని, దేశమును నాశనము చేయుటకు మిడతలకు సెలవిచ్చినప్పుడే గాని, నా జనులమీదికి తెగులు రప్పించినప్పుడే గాని, నా పేరు పెట్టబడిన నా జనులు తమ్ముతాము తగ్గించుకొని ప్రార్థనచేసి నన్ను వెదకి తమ చెడుమార్గములను విడిచినయెడల, ఆకాశమునుండి నేను వారి ప్రార్థనను విని, వారి పాపమును క్షమించి, వారి దేశమును స్వస్థపరచుదును" (7:13, 14).

దేవాలయం నిర్మించబడింది. సొలొమోను దాన్ని ప్రతిష్ఠించాడు. దానికి బదులుగా దేవుడు యిలా అన్నట్టున్నాడు, "సొలొమోనూ, ఈ గృహాన్ని నేను అంగీకరించాను, కాని జీవితాలను కట్టే స్థానాన్ని ఈ యిండ్లు కట్టడం తీసికోలేదు. ఈ కట్టడాన్ని ప్రతిష్ఠించడంతో పాటు, నీవును, నీ జనులును ప్రతిష్ఠించుకొనండి. అలా చేయకుంటే, నీ మీదికి తెగులును పంపుతాను – వర్షంలేమి, మిడతలు, అనేక విధములైన బాధలను మీ మీదికి పంపి – నిన్ను నేను నా వైపుకు త్రిప్పుకొంటాను." అప్పుడు ఆయన మన లేఖన భాగాన్ని యిచ్చాడు 7:14. ఉజ్జీవం కొరకు దేవుడు ఏమి ఏర్పాటు చేశాడో దీన్ని విభాగించి చూద్దాం.

I. ఒక జనము: "పాతవాళ్లను నిలబెట్టకుండ సంఘాల్లో క్రొత్త సభ్యులు అక్కర ఉండదు."
   A. "నా జనులు."
      1. దేవునికి ఎల్లప్పుడు తన ప్రజలున్నారు.
      2. నేడు: యోహాను 1:12; 3:5; 1 పేతురు 1:22, 23.
   B. "నా పేరు పెట్టబడిన నా జనులు." దేవుని ప్రజలు ఆయన నామాన్ని ధరించినవారు.
      1. పాత నిబంధన (సంఖ్యాకాండము 6:27).
      2. క్రొత్త నిబంధన (1 యోహాను 3:1, 2; 1 కొరింథీయులకు 1:2; అపొస్తలుల కార్యములు 11:26).

II. ఆత్మ సంబంధముగా సిద్ధపడిన ప్రజలు.
   A. తగ్గించుకొనుట ద్వారా: "నిన్ను నీవు తగ్గించుకొను." సామెతలు 6:16, 17; 8:13; 16:18; యెషయా 57:15; మత్తయి 5:3; లూకా 14:11; యాకోబు 4:6; 1 పేతురు 5:5, 6 చూడు.
   B. ప్రార్థించుట ద్వారా: "ప్రార్థన." మత్తయి 7:11; 21:22; యాకోబు 1:17; 5:16; 1 యోహాను 5:14, 15 చూడు. "మనం ముందుగా ప్రార్థించేవరకు మనం సిద్ధపడలేదు."
   C. దేవుని వెదకేవారిని: "నన్ను వెదకి."
      1. ఇందులో ప్రయాస గుప్తమైయుంది.
      2. మన యిష్టాలను దేవుని చిత్తానికి లోబరచుకోవాలని గుప్తమైయుంది (మత్తయి 6:33; కీర్తన 27:8).
   D. జీవితాన్ని మార్చుకొనుట ద్వారా: "వారు తమ చెడు మార్గములను విడిచినయెడల."
      1. బైబిలును అలక్ష్యం చేయడంనుండి తిరిగిన యెడల (హోషేయ 4:6).
      2. ఒకరిపట్ల ఒకరికి కలిగిన దుష్ట స్వభావమునుండి (యోహాను 13:35).

    3. నశించినవారి పట్ల మన అలక్ష్య స్వభావంనుండి.
    4. లౌకిక సంబంధమైన ప్రతిదానినుండి, దేవునికంటె ఈ లోక విషయాలను అధికంగా ఆలోచించేదానిలోనుండి. "దీన జీవితానికి మనం ఎక్కువగా ఒత్తిడి పెట్టబడ్డాం."

III. దేవుని దీవెనలు పొందడానికి సిద్ధపడిన జనులు.
  A. దేవుడు వినడం అనే దీవెన పొందడం: "అప్పుడు నేను పైలోకమునుండి వినెదను."
  B. దేవుని క్షమాపణ అనే దీవెన: "నేను వారి పాపములను క్షమింతును."
  C. దేవుని స్వస్థత అనే దీవెన: "నేను వారి దేశమును స్వస్థపరతును."
    1. పాత నిబంధనలో, భౌతికమైన స్వస్థత మీద నొక్కి చెప్పబడింది.
    2. క్రొత్త నిబంధనలో, ఆత్మ సంబంధమైన స్వస్థత.

ముగింపు

కీర్తన 85:6ను ఆలోచించు: "నీ ప్రజలు నీయందు సంతోషించునట్లు నీవు మరల మమ్మును బ్రదికింపవా?" "మమ్మును తిరిగి ఉజ్జీవింపజేయుము" అని మనలో ప్రతి ఒక్కరం చెప్పుదాం.